ఎలిఫిన్‌స్టనులో ప్రదర్శింపనున్న "A Chump at Oxford" అను ఫిల్ములో పాల్గొనిన లారెల్, హార్డీలు.

భవానీవారి 'చండిక'

రెండులక్షలు తిన్న చిత్రమేనా యిది?

శ్రీ కె. కుటుంబరావు

ఏ చిత్రంలోనైనా ఉండేలోపాల యొక్క ప్రకృతినిగురించీ, ఆ లోపాలకు మూలాధారాలనుగురించీ చర్చించకపోతే విమర్శ అనిపించుకోదు. అప్పుడు కాని ఆ విమర్శ వల్ల ఎవరికైనా ఏమాత్రమైనా ప్రయోజనం ఉండదు. భవానివారి 'చండిక' చారిత్రక చిత్రం అన్నారు. రాజులూరాణులూ పాత్రలుగా గల చిత్రం చారిత్రక చిత్రమైతే ఇదీ చారిత్రకచిత్రమే. ఇది ఏ దేశ చరిత్రకు సంబంధించినదో, ఏ కాలానికిచెందినదో తెలుసుకునేటందుకు చిత్రంలో దుస్తుల్లో గాని, సంభాషణలోగాని ఏమాత్రము ఆధారం దొరకలేదు. చరిత్రకు సంబంధించిన ఒక సంఘటన చిత్రించారన్నకీర్తి భవానివారికి వచ్చే అవకాశంలేదు. పోతే కథలో ఇతర సంబంధమైన ఘనత- ఈ నాటి ప్రేక్షకుడికి ఉపకరించే ఒక నీతి- ఈ నాటి సమస్యలను పరిష్కరించే ఒక చిన్న సాధనం- ఏమైనా ఉందా అంటే, లేదు. సహజమైన, శాస్త్రీయమైన పాత్రపోషణా, కథలో ఆకర్షణీయమైన శిల్పంకూడా ఏమీ లేదు. ఈ కథలో ఏమిచూసి భవానివారు దీన్ని చిత్రంగా తీశారో బోధపడదు. కథను ఎన్నుకోవటం విషయంలో ఇంత నిర్లక్ష్యం భవానీ వారికేగాక ఏ ఇతర ప్రొడ్యూసరుకుకూడా ఎంతమాత్రమూ తగదు. కనక ఈ మాటలతో ఒక్క భవానీవారినే ఖలిపేస్తున్నానని ఎవరూ అనుకోనక్కర్లేదు. అంత ధనవ్యయం చేసికూడా భవానీవారు అందరూ నడిచే ముళ్లకంచెల దారికే వెళ్లారే అనిమాత్రం చింతిస్తున్నాను. చిత్రానికైన ఖర్చులో యాదృచ్ఛికంగా భరించి నలుగురు కథకుల్ని నియమించి ఆలోచిస్తే కన్నా కట్టేసుకోవచ్చునే! భవానివారికా ఆలోచన ఎందుకు పోలేదూ?

రేపు ప్రేక్షకులు అడగబోయ్యే ప్రశ్నలను గురించి చిత్రం తీసేవారు శ్రద్ధఉంటే తెముతామే అడుసుకోవచ్చును. చండికలో సంఘర్షణఉంటే అది ఎవరెవరికి? లేక, దేనికి దేనికి? చండిక యొక్క ప్రకృతి ఏమిటి? ఆమె మానసిక పరిణామానికి ఆధారభూతాలైన అంశాలేమిటి? రాజుయొక్క ప్రకృతిఏమిటి? తన మరదలి పన్నాగంలో అంతసులభంగాపడిన ఆరాజునుగురించి మంత్రి ఘనంగాచెప్పేమాటల్లో అర్థమేమిటి? రాజును చండిక మొదటనే ఎందుకు చంపలేదు? ప్రజలకు పెరిచిఅయితే, ఆ ప్రజలు రాజుచచ్చిన తరువాత ఏమైనారు? రాజు చావునుగురించిన చర్చ తరవాత కథలో కించిత్తయినా లేకపోవటం దేనికి? చండిక పెత్తనం రాగానే ధర్మశుభైదులోనుంచి ఎందుకు విడిపించలేదు? అతనికి తన ఆశయం ఎందుకు చెప్పలేదు? ఇటువంటి ప్రశ్నలకన్నిటికి తృప్తికరమైన సమాధానా లివ్వటం కథ రాసినవారికి తెలిసిఉంటే చండికచిత్రం ఉత్తమజాతి చిత్రంగా తయారై వుండేదనడానికి సందేహంలేదు. ఈసందర్భంలో భవానివారు ఆగ్రహించకుండాఉంటే ఒక్క విషయం మనవిచేస్తాను. శిల్పంతోకూడుకున్న ఏపనిచేసేవాడుకూడా తన పనితనానికి ప్రతిఫలాపేక్ష అనగడుగునా అడ్డంరానిస్తే శిల్పం చెడితీరుతుంది. ప్రేక్షకులను రంజింపచేయ్యటానికని ఇక్కడ ఈ దృశ్యమూ అక్కడ ఆ దృశ్యమూ, ఇక్కడ ఈ సంభాషణ అక్కడ ఆ సంఘటనా పెట్టుకుంటూపోతే చివరకు నిర్మాణం పోని దాని శృంగారం మరింకా నికృష్టమైపోతుంది. మనప్రొడ్యూసర్లకు శిల్పంలో విశ్వాసం ఇంత వరకు కలగనేలేదు. వారి విశ్వాసమంతా ప్రేక్షకుని చపలబుద్ధిలోనే మాత్రమే. అభిరుచులు మారవు. ఇవాళ ఏం చూడటానికి ఈ ప్రేక్షకులు పేడా ఇచ్చారో రేపు వాన్ని చూసి అసహ్యించుకుంటారు. శిల్పంమారదు. దానియందు ప్రేక్షకులకు అభిరుచి కలిగే సదుపాయం ఎంత త్వరగా ఏర్పడితే మన సినిమా పరిశ్రమకు అంత త్వరలో మోక్షం!

సంస్కారం గల ప్రేక్షకులు నిరసించే ప్రస్తుత చిత్రాలకన్న చండిక అటే భిన్నమైన చిత్రం కాదు. పాశ్చాత్య చిత్రాలూ, మంచి తరగతి హిందీచిత్రాలూ చూసి ఆనందించటం నేర్చుకున్న ప్రేక్షకవర్గంలో … చిత్రం కాదు చండిక. ఇందులో ఏ మాత్రమూ సందేహంలేదు. అటువంటప్పుడు భవానీవారు ఒకచిన్న విషయం గమనించి ఉండవలిసింది—మన ప్రేక్షక ప్రపంచంలో హిందీ చిత్రాలమీద వ్యామోహం నానాటికీ జాస్తి అవుతున్నది. అది తెలుసుకుంటే చండిక మీద భవానివారు దాదాపు రెండులక్షలు ఖర్చు చెయ్యకపోదురేమో.

నిజానికి రెండులక్షలు ఖర్చుచేసిన లక్షణాలు చిత్రంలో ఎక్కడా లేవు. అందుచేత వృథా వ్యయం అయి ఉంటుందని భావించవలసి వస్తున్నది. చిత్రాలు తీసేటప్పుడు వృథావ్యయం చెయ్యటం పరిశ్రమయొక్క దృష్టిలో మహాపాపం. "మా డబ్బు మేము ఖర్చు చేసుకుంటాం, నీకేం?" అన్నట్టు కాదు. అసలే మన ప్రొడ్యూసర్లు ఒకరినొకరు అనుకరించుకుంటూ తప్ప చిత్రాలు తియ్యలేకుండా ఉన్నారు—తప్ప తాగినవాళ్లు ఒకరినొకరు ఆధారం చేసుకుని నిలబడగలిగినట్టు మన చిత్రాలవ్యయం నానాటికీ పెరిగిపోవటానికి కారణం వాటి వ్యయం నానాటికి పెరిగిపోవటమే. చెబితే నమ్మశక్యంగాని మాట - కాని అక్షరాలా యథార్థం. ఒకరు ఎనభైవేల అడుగులు పూటు చేశారని మరొకరు లక్ష పూటుచేసి, ఒకరు ఒక తారకు 5 వేలిచ్చారని మరొకరు 10 వేలిచ్చి, ఒకరు 50 మందితో లాడ్జి నడిపారని మరొకరు 90 మందితో నడిపి మన ప్రొడ్యూసర్లు ఉన్మాదంతో అన్యాయంగా ప్రవర్తిస్తుంటే ఇటువంటి యవ్వాలకు అవకాశం కలగటంలో వింత యేముంటుంది? ఒకడు లక్షరూపాయలతో చేసిన పని మనం 80 వేలతో చేతామనుకోవటం మగతనం-యింకెక్కడైనా, సినిమా ప్రపంచంలో కాదు!

అవివరకే చెప్పాను, మళ్లీకూడా చెబుతున్నాను. ఏ ప్రొడ్యూసరుకూడా విమర్శకులను ప్రొడ్యూసర్లకు సహజమైన విరోధులకింద కట్టవద్దు. సక్రమంగా ఉపయోగించుకుంటే వారివల్ల జరగగల మహోపకారం లేకపోలేదు. ఫలాని పనిచెయ్యమని సామాన్యంగా విమర్శకుడు చెప్పలేనిమాట నేనంగీకరిస్తాను. ఫలాని పని చెయ్యవద్దు అని విమర్శకుడు ముందుగానే చెప్పగలడు. విమర్శకుణ్ణి ఆహ్వానించ వలసింది ట్రేడ్ షో చూడడానికి కాదు. ప్రారంభోత్సవం చూడటానికి- ఇంకా అంతకుముందే కూడానూ. విమర్శించటం ప్రొడ్యూసర్లు భావించేటంత సులభం కాదు. నిజంగా విమర్శించగలవాడు మొదటినించీ ప్రొడక్షనులో ఉంటే చిత్రానికి మహోపకారం చెయ్యగలడు.

చండికపాత్ర ధరించిన కన్నాంబనుగురించి ప్రత్యేకించి రెండుముక్కలు చెప్పదలచుకున్నాను. కన్నాంబ ఎప్పటికైనా ఆంధ్రులంతా గర్వించదగిన పాత్రను ఇస్తుందని నేను చాలా కాలంగా ఆశిస్తున్నాను. (ఇటువంటి ఆశ నేనింకెవరిమీదా పెట్టుకోలేదు.) ఈసారి కన్నాంబకు అటువంటి అవకాశం దాదాపు చేతికిదక్కి ఫలితం లేకపోయిందనిపించింది.

చండికపాత్ర కారెక్టర్ పార్టు. ఆమె ట్రాజిక్ హీరోయిన్. ఇటువంటి పాత్రను నాటకరంగం మీద స్థానం నరసింహారావుగారు ఒక్కరే జయప్రదంగా చిత్రించగలిగారు. అటువంటి పాత్రను తెరమీద చిత్రించబోయి కన్నాంబ చిక్కుకొట్టింది.

తన తప్పువల్ల కాదు. చండిక పాత్రను సృష్టించినవారికే ఆపాత్రయొక్క స్వరూపం సరిగా అర్థంకాలేదు. సంగీతాలు పాడుతూ అశాస్త్రీయంగా నృత్యం చెయ్యటమూ, తన ప్రయత్నాలన్నీ నిష్ఫలమైన తరువాత తన్ను తాను పతితకిందకట్టుకొని వాపోవటమూ ఆ పాత్రకు ఉచితమైన లక్షణాలుకావు. ఆ పాత్రను పోషించటంలో జరిగిన ఇతర అసూక్ష్మతలలో పాల జోలికి పోవటం ఇక్కడ చాలా అప్రస్తుతం. కాని చండికలోఉన్న నిజమైన విషాద ప్రకృతి tragic element సరిగా ప్రకటన కానేలేదు. మంత్రి మోసగాడనీ, రాజు మంత్రివలలో చిక్కాడనీ, ప్రజలు ఉన్న పరిపాలనలో చాలా బాధలు పడుతున్నారనీ చండిక అనటంలో చండికయొక్క స్వార్థం తప్ప ఏమాత్రమూ సత్యం లేదని నామటుకు నేనే చిత్రం చూస … ప్రకటించలేకపోయినాను. ఇటువంటి పొరపాటు చండికభర్త పడటం ఉచితంగాని, ప్రేక్షకులే పడటం ఉచితం కాదు. చండికచేత "నేనే రాణి" అనిపించారు— పాడించారు కూడానూ, కాని అందులో కూడా చండికను దహిస్తున్న స్వార్థం ప్రస్ఫుటం కాలేదు. తనభర్త రాజు కావాలని నిశ్చయించుకున్న తరువాత చండిక అమాయికత్వంలో పొందే ఆనందమే కనిపించింది. ఆ పాత్రలో అసూయా అధికారదాహమూ స్పష్టంగా కనిపించలేదు. అది స్పష్టంగా చూపించబడితే వాటితో, చండికకు భర్తమీదగల అనురాగంతో సమన్వయించటం కథకుడికి చాలా కష్టసాధ్యమై ఉండేది. అందుచేత కథకుడు పక్కకు తిరిగిపోని పాత్రను గోతిలో పడనిచ్చాడు.

ఇంత అసమగ్రమైన ఈ పాత్రను కన్నాంబ చాలా ధైర్యసాహసాలతో శక్తికందనలేకుండా నిర్వహించటానికి మంచిప్రయత్నం చేసింది. ఆమె నటనలో ఏదైనా లోపం ఉన్నప్పటికీ ఆ లోపం స్క్రిప్టులోనూ, అనూహ్యమయిన సంభాషణల్లోనూ, ప్రతిభాహీనమైన డైరక్షనులోనూ ఉందనుకోవాలి. ఎందుచేతనంటే అక్కడక్కడా కన్నాంబ అమిత నిబ్బరంగా జయప్రదంగా చండికపాత్రను నిర్వహించగలిగింది. రెండు మూడు ఘట్టాలు అట్లా చెయ్యగలిగినమనిషి మిగిలిన ఘట్టాలకూడా … అవసరం కనిపించదు. ఉన్న పరిస్థితుల్లో ఈ చండిక పాత్రను మరొకరైతే ఈ మాత్రమైనా నిర్వహించి ఉండకపోదురేమో.

నటన విషయంలో కన్నాంబ తరువాత బళ్లారి రాఘవాచార్యి, లలితా చేసిన పాత్రనిర్వహణం మెచ్చుకోతగినది. రాఘవాచారిగారు ఆ చిత్రాని కాచిత్రంలో అభివృద్ధి చూపించటం చూస్తే ఆయనకు సినిమా శిల్పం నానాటికీ అర్థమవుతున్నదనుకోవాలి. త్వరలోనే … అమూల్యమైన సినిమా నటుడుగా పరిణమించటం కంటే వాంఛనీయమైన విషయం ఏముంది?

మా సినిమా పుట

లక్షరూపాయలకు తక్కువతో మంచి తెలుగుచిత్రం ఎందుకు రాదు?

"బుసభేదు"

ఆంధ్రపత్రిక ఉగాది సంచికలో శ్రీ గూడవల్లి రామబ్రహ్మంగారు "తెలుగు ఫిలిం పరిశ్రమ" ను గురించి వ్రాసిన వ్యాసంపైన 12-4-40 తేదీ రాజాగారు వ్రాసిన సమాధానం, తదుపరి 16-4-40 తేదీ రామబ్రహ్మంగారు 'రాజా' గారికి వేసిన ప్రశ్నలు, రాజాగారి ప్రత్యుత్తరం యీవాదోపవాదాలపైన కొడవకంటి కుటుంబరావుగారి తీర్పు యివన్నీ చూచినా తెనుగులో లక్షకు తక్కువైతే మంచి ఫిలిం రాదా? అనే ప్రశ్న పలువురను బాధిస్తూనేవుంది. ప్రొడ్యూసరు కావలెనని వుద్దేశముండేవారికి ముఖ్యంగా తెలుసుకోవలెనని కుతూహలం వుంది. అనుభవజ్ఞులైన రామబ్రహ్మంగారో అట్టివారు మరొకరో విపులంగా వ్రాసి సంశయవిచ్ఛేదం చేస్తే పాఠకలోకం సంతోషిస్తుంది. రామబ్రహ్మంగారి మొదటి వ్యాసంలో "ఒక ఫిలింకు అయ్యే ఖర్చు" అనే పట్టీని యింకా విశదంగా యిస్తే బాగుండేది. "వగైరా" "సాదరు" యీ పదాలలో యేయేఖర్చులు చేరుతాయో తెలియదు. పరిశ్రమలో దిగబోయే ప్రొడ్యూసర్లను 'హుషార్' అని హెచ్చరించే ఆ వ్యాసంలో మాటలు యెంత మరుగులేకుండావుంటే అంత మంచిది. రామబ్రహ్మంగారినిగాని "రాజు"గారినిగాని విమర్శించడానికి కాదు యీ వ్యాసం. నాకు ఫిలిం పరిశ్రమలో అనుభవమూ లేదు. అయినా "రాజు"గారు ప్రొడ్యూసర్లపైన అభిమానంతో వారి శ్రేయస్సు కోరి వ్రాసిన 12-4-1940 తేది వ్యాసానికి తగిన ప్రతిఫలం లేనందుకు విచారిస్తూ మంచిఫిలిం లక్షరూపాయలకు తక్కువలో తీయవచ్చునని సూచన చేయుచుంటున్నాను. అనుభవజ్ఞులు సరికాదనీ, సరియైనదనియైతే నావంటివారు చాలామంది సంతోషిస్తారు.

ఫిలింనిర్మాతలు కథ, సినేరియో, డైలాగులు ముందే జాగ్రత్తగా వ్రాసుకొని పిమ్మట ఆక్టర్లను బుక్కుచేసి నాలుగు నెలలకు పైబడకుండా చిత్రంతీస్తే యీ క్రింది మొత్తంతో మంచిచిత్రం తీయవచ్చునని తోస్తుంది.

(రామబ్రహ్మంగారి 'అయిటంల క్రమము' ననుసరించి:-)

1. స్టూడియో అద్దె... 12 00

2. "ఫిలిం (ఒకనెలక్రిందటిధర ప్రకారం) చేస్తే చిత్రం 14 వేల అడుగుల పొడుగుకు పిక్చర్ (Picture Negative) నెగెటివు. వెయ్యి అడుగులు రు 150/- ల ప్రకారం 14 వేలకు. రు. 2100

దుబారా (Wastage) క్రింద 16 వేల అడుగులు పోయినా 2400

సౌండు నెగెటివు (Sound Negative) వెయ్యి అడుగులు రు 52/- ల ప్రకారం 14 వేలకు 728

దుబారా (Wastage) క్రింద 16 వేల అడుగులు పోయినా. 832 16020

పాజిటివు (Positive) 1000 అడుగులు రు. 50/-ల ప్రకారం 14 వేలకు. 700



సాగర్ లో ప్రదర్శించుచున్న "కుంకుమ్" అను హిందీటాకీలో ముఖ్య నాయకపాత్ర ధరించిన శ్రీమతి సాధనాబోస్.

దుబారా రెండువేల అడుగులు అయినా 100

6860

కాపీ 1 కి లేబరేటరీ ఖర్చులతోసహా రు. 1000/-ల ప్రకారం 10 కాపీలకు. 10000

16860

5% ప్రకారం డిస్కౌంటు. 840

పోటీ:— మొత్తం రు. 16020

3. కథ, కాపీరైటు, కవి వగైరా (రామబ్రహ్మంగారి పట్టీ ప్రకారం) 1500

29,520

4 డైరెక్టరు అసిస్టెంట్లు (రామబ్రహ్మంగారి పట్టీప్రకారం) 5000

5 మ్యూజిక్ డైరెక్టరు వగైరాలకు 3500

6 ఆర్టు డైరెక్టరు అసిస్టెంట్లు 2000

7. సెట్టింగుల అలంకారాలు ప్రత్యేక నిర్మాణాల విలువ-స్టూడియోలో. లేని అలంకారాలు బాడుగకు తెచ్చుకుంటే యే కొద్ది దినాలకో వేలు యిచ్చుకో నవసరముండదు. అట్లంటే "పుకార్"వంటి గొప్ప సెట్టింగుల చిత్రం విషయం కాదు. సామాన్యంగానని మనవి.

8 దుస్తులు (గొప్పగా కాదు) స్టూడియోలో నివి కాక 500

9. మేకప్ వగైరాలు 200

10. షూటింగు లాడ్జింగు ఏర్పాట్లు చిత్రంలో ఆక్టుచేసే ఆక్టర్లందరు చిత్రం పూర్తియయ్యేవరకు వుండనక్కరలేదు గనక నాలిలో ముఖ్య పాత్రలకు, సాధారణ పాత్రలకు తగినట్లు మనిషి 1 కి రోజు 1 కి రు 12-0-0 ల ఖర్చుప్రకారం పెట్టుకున్నా—

15 వరకు 4 నెలలు - 15 × 12 × 4- రు 720.

20 ,, ,, ,, - 20 × 12 × 2- 480

10 ,, 1 ,, - 10 + 12 - 120

1320

11 షూటింగు సమయాన భోజనాలు ఫలహారాలు సిగరెట్లు. (రాజసూయ యాగం చేసినట్లుగాక) సగటున దినం 1 కి రు 30/-ల ప్రకారం 45 షూటింగు రోజులకు 1350.

12. నటీనటుల వేతనాలు:— ఈ అయిటం నిర్ధారణ చేయడానికి వీలులేనిది కాంచనమాల వంటి గొప్పతారలు కావలెననిపట్టు పట్టకపోతే. 1000.

(13) ఇతర ఎక్స్ట్రాలు (భోజనాదులతో సహా) 1000

(14) లేబరేటరీ ఖర్చులు కాపీలకు వగైరా ఈ అయిటం 2 వ అయిటంలో వచ్చినది గనుక యిచ్చట అనవసరము. ......

(15) ట్రావెలింగు ఖర్చులు (రామబ్రహ్మంగారి పట్టీప్రకారం 2000

(16) మెడికల్ ఖర్చులు 200

(17) పెట్రోలు కార్లు టాక్సీలు 4000

(18) 'లోకల్' పబ్లిసిటీ (పేర్లు కట్ అవుట్లు బ్లాకులు)

(19) పేపర్ల అడ్వర్టయిజుమెంటు 10000

(20) రిలీజు పబ్లిసిటీ

(21) సాదరు ఇతర ఖర్చులు (రామబ్రహ్మంగారి పట్టీప్రకారం 6000

76090

ఈ మొత్తానికి యింకా కొంచెం యెక్కువే అయినా, రామబ్రహ్మంగారి అంచనాప్రకారం రెండు చిత్రాలకయ్యే మొత్తమునో యీ అంచనాప్రకారం 3 చిత్రాలు తీయవచ్చును. దేశకాలపరిస్థితులబట్టి బాగా ఆలోచిస్తే రెండు చిత్రాలతో వచ్చే రాబడికంటే మూడు చిత్రాలవల్ల వచ్చే రాబడియెంతో అధికంగా వుంటుంది. ఈమధ్య బయట పడిన చిత్రాలన్నీ లక్షలకు పైబడినవనే సంగతి వాస్తవమే. కానీ వై. వి. రావుగారు సుమారు 80 వేలతో "మళ్లీ పెండ్లి" తీసినారని వాడుక.

'వాహిని'వారితో నాకు పరిచయము లేకపోయినా, నాకమిత్రునితో నాకుగల పరిచయమువలన ప్రతిభావంతులగు బి. యన్. రెడ్డిగారి వ్యాపారదక్షతలు, యేర్పాట్లు, నిం కేటి 'సుమంగళి' యితర లంపరికంటే తక్కువ మొత్తంలో 80 వేలకు మించక వుంటుందని చెప్పవచ్చును. సుమంగళి విడుదలతోటే నాని … బయట పెట్టి రెడ్డిగారు తెనుగుటాకీపాత్ర ప్రాముఖ్యతకు కారణరని నమ్ముతున్నాను.

సెలెక్టులో ప్రదర్శించుచున్న "భాగీ" అను హిందీటాకీలో నొకసన్నివేశము.

తారలకిచ్చే జీతాలకు మితిఉండనక్కరలేదూ?

(కళావినోది)

తారల కెంతెంత జీతాలిస్తే గిట్టుతుంది? ఇది నిజంగా తేల్చవలిసిన సమస్యే. ఈ వేలసంఖ్యల్లో అర్థంలేదేమో!. ఒకవేళ మనం ఈసంఖ్యలనుచూసి అనవసరంగా అసూయపడుతున్నామేమో! ఎట్లా చూసినా ఇది విచారించవలసిన సమస్యే.

తేల్చటం అంత కష్టమైన విషయంకూడా కాదు. చిన్న భస్తుభారంలెక్క.

మాటవరసకు ఒకతారకు 5,500 రూపాయలు జీతం ఇచ్చారనుకోండి. అదే ఊరూపేరు లేనిమనిషికయితే 500 ఇస్తారనుకోండి. అప్పుడు తారత్వంకింద చేసిన ఖర్చు 5,000.

మామూలు సినిమా ప్రేక్షకు డిచ్చేది రెండణాలు. అందులో ప్రొడ్యూసరుకు దక్కేది అణా మాత్రమే. అయిదువేలరూపాయలంటే 80 వేల అణాలు. కథ ఏమయినా, డైరెక్టరెవరైనా ఆ తార ఉంటే చాలు చిత్రం చూసి పొయ్యేవాళ్లు 80 వేలమంది ఉంటే తారకిచ్చేది గిట్టుతుంది.

అయితే మామూలు ప్రేక్షక ప్రపంచం అట్లా ఉండదు—కొందరు కేవలమూ ఆతారకోసమే చిత్రం చూసేవాళ్లూ, మిగిలినవాళ్లంతా ఆతారను ఏమాత్రమూ లక్ష్యంచెయ్యనివారూగా ఉంటారు. కొందరికి ఆతారయందు సగం ఆకర్షణమాత్రమే ఉంటుంది. అంటే వారు ఆతారతోపాటు కనీసం మరో ఆకర్షణ అయినా ఉండందే చిత్రం చూడటానికి రారు. ఈరకంవారే అంతా అనుకుంటే వారు 160 వేలమంది ఉంటే కాని తారకిచ్చేది గిట్టదు. ఆవిధంగానే 320 వేలమంది తారయందు నాలుగోవంతు ఆకర్షణగలవారుంటే తారజీతం గిట్టుతుంది. ఈ విధంగా పోయినకొద్దీ సంఖ్య పెరుగుతుంది. ఎటువచ్చీ అన్నిటికన్న 80 వేల సంఖ్యే అన్నిటి కన్నా చిన్నది.

మన సినిమాప్రపంచంలో అయిదువేలు తీసుకునే తారలున్నారు. కాని పై సంఖ్యలను తృప్తిపరిచేశక్తి వారి కెవ్వరికీ ఉందనుకునే అవకాశం లేదు. ఇక పదివేల జీతాలనూ పదిహేనువేల జీతాలనూ గురించి చెప్పేదేమిటి?

"అయితే మరి ఈ జీతాలను ఇచ్చేవాళ్లెట్లా ఇస్తున్నారు? నష్టం వస్తున్నదా?" అని అడగవచ్చును. కొంపల్ని కొట్టి గద్దలకు వెయ్యటం మనం ఎరగని విషయమా? ఏ చిత్రం వచ్చినా చూసే మూకబోలెడుండి. దేశంలో వచ్చిన కొత్త చిత్రం ఎంత అసహ్యంగా ఉందో అని చూసిపొయ్యే బాపతు చాలామంది ఉన్నారు. చిత్రంలో మంచి సెట్టింగులుంటే బోలెడుడబ్బు రావచ్చు. సెట్టింగులు తారలకూడదిగా డబ్బుతెగవు గా! మంచి కీర్తనలుంటే డబ్బు రావచ్చు. కీర్తనలు రాసేవాళ్లు చవుకే గా!

ప్రస్తుతం మన తారల జీతాలన్నీ, సినిమా పరిశ్రమకూ ఆధారభూతంగా ఉన్నది నేను పైన చెప్పిన ప్రేక్షకవర్గమే. కాని వాళ్లమీద ఆధారపడి ఎంతకాలం ఈపరిశ్రమ నడవదు. ఇది unstable condition. ఇట్లా ఎంతోకాలం వెళ్లదు చూస్తూఉండండి!...

మనదేశంలో సినిమా కంపెనీలకన్న విమర్శకుల సంఖ్య జాస్తి కావటానికి కారణం ఏమిటంటారు? "ప్రతివాడూ ఫోటోగ్రఫీ బాగాలేదు, డైరక్షను బాగాలేదనేవాడే! ప్రతివాడూ విమర్శకుడే!" అని చాలామంది ప్రొడ్యూసర్లకి కడుపుకోపంగా ఉంది. హిందీ చిత్రాలు నోరుమూసుకుని చూసినవాళ్లు తెలుగు సినిమాలను విమర్శించటం ఎందుకో వారికి అర్థం కాలేదు. "పొరుగింటి పుల్లకూర రుచి," అని చెప్పుకున్నారు.

అసలు రహస్యం నేను చెబుతాను వినండి. జన్మతహా ప్రతివాడిలోనూ విమర్శనాశక్తి ఉంది. మంచి కళాకర్త అయితే ఆశక్తిని చంపేస్తాడు. సి. జి. నాడ్‌హౌసు అనే హాస్యకారుణ్ణి గురించి రాస్తూ ఒక విమర్శకుడు ఈవిధంగా అన్నాడు. "నేను నవ్వగలనే కాని నాడ్‌హౌస్‌ను విమర్శించలేను."

మంచి చిత్రం చూస్తూ నూటికి తొంభైతొమ్మిది మంది అవిమర్శకులని భావించాలి. ఒక చిత్రంలో కళ ఉన్నదీ లేనిదీ నిర్ణయించటానికి అసలిది ఆఖరు సాధనం.

పాశ్చాత్య చిత్రాలు చూసేటప్పుడు కాని మంచి హిందీచిత్రాలు చూసేటప్పుడు కాని జాగ్రత్తగా గమనించండి. కథ ఎత్తుగడలోనే ఏదో తిరుసుకుపెట్టి ప్రేక్షకుణ్ణి కథాప్రవాహంలో పడేస్తారు. ఆ తరువాతి మనబుద్ధి ఆకథాక్రమం మీదనే ఉంటుందిగాని ఫోటోగ్రఫీ ఎట్లాఉందో సౌండు రికార్డింగెట్లాఉందో గమనించ బుద్ధిపుట్టదు. అవి నిజంగా బాగాలేకపోతే గమనించే తీరుతామనుకోండి. క్రియకు ఫోటోగ్రఫీ, సౌండు బాగా ఉండటం దేనికయ్యా అంటే గమనించబడకుండా ఉండటానికి. మనదృష్టి కథమీదినించి వాటిమీదికి పోకుండా ఉండటానికి! ఈ సంగతి మనవాళ్లు, పాపం ఎరుగరు. వీరామనాథనో, శైలేన్ బోసో ఉన్నాడనే తృప్తే కాని కథ ఎట్లాఉండాలో ఆలోచనలేదు. చివరదాకా చిత్రంచూసిన ప్రేక్షకుడు, "కాస్త ఫోటోగ్రఫీ సౌండూ బాగున్నాయి కాని పిక్చర్లో ఏమీలేదు" అని పాతాడు.

(౨-వ పేజీ చూడుడు)